# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 22 జూలై 2025 | పేజీలు 8





ఐదంతస్తుల ప్రణీత్ అక్రమ కట్టడంలో మున్సిపల్ చర్యలు 2024 జూలై 3.. ఫైల్‌ఫోటో..




2024 జూలై 3 నాటి కూల్చేసిన.. ఫైల్‌ఫోటో..

మల్లంపేట్ ప్రణీత్ అక్రమ నిర్మాణంలో.. పరదాల చాటున పనులు..





దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారి టిపిఎస్ సంజునా..



దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్..

- దుండిగల్ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలు ప్రోత్సహించే ప్రత్యేక అధికారులు..!
- కమిషనర్-టిపిఎస్ కనుసన్నల్లో కూల్చేసిన నిర్మాణాలకు మహర్ధశ..
- అలంకార ప్రాయంగా దుండిగల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్..
- 2024 జూలై 3న గ్యాస్ కట్టర్తో కూల్చేసిన ప్రణీత్ ఐదంతస్తుల అక్రమ నిర్మాణం..
- మల్లంపేట్ సర్వే నెం.172, ప్లాట్ నెం.88, 89 లో 500 గజాల్లో భారీ అక్రమ నిర్మాణం..
- 100 ఫీట్ల ప్రపోజ్డ్ రోడ్డులో ఐదంతస్తుల నిర్మాణానికి జీరో పర్మిషన్..
- ఫైల్ నెంబర్ "టిఎస్/029842/2024" ప్రతిపాదనలు తిరస్కరించిన మున్సిపల్..
- పాత కమిషనర్ కె.సత్యనారాయణ, ప్రస్తుత టిపిఎస్ సంజునా హయాంలో డిమాలిషన్..
- కొత్త కమిషనర్ వెంకటేష్ నాయక్, ప్రస్తుత టిపిఎస్ సంజునా కనుసన్నల్లో పునర్నిర్మాణం.
- కమిషనర్-టిపిఎస్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..ముడుపులకే ప్రాధాన్యత..
- సీఎంవో నుండి సిఫార్సులు అంటూ మభ్యపెడుతున్న కమిషనర్..!
- అక్రమ నిర్మాణాలకైనా, అక్రమ రోడ్డు నిర్మాణాలకైనా "సీఎంవో" సిఫార్సులేనా..?
- దుండిగల్ మున్సిపాలిటీలో మారు మోగుతున్న "సీఎంవో" రికమండేషన్‌లు..

# బేరం కుదిరింది..?

## అప్పుడు కూల్చారు..! ఇప్పుడు కట్టనిస్తున్నారు..!

బడా నిర్మాణ సంస్థ అయిన మల్లంపేట్ ప్రణీత్ బిల్డర్స్ ఐదంతస్తుల అక్రమ కట్టడాన్ని సరిగ్గా ఏడాది క్రితం (2024 జూలై 3న) టౌన్‌ప్లానింగ్ అధికారిని టిపిఎస్ సంజునా ఆదేశాలతో కూల్చివేతలు చేపట్టారు..! గ్యాస్ కట్టర్‌లతో మూడు స్లాబులు కూల్చేశారు.. ఇది ఏడాది క్రితం మాట.. కట్‌చేస్తే మళ్ళీ గత రెండు నెలలుగా నిర్మాణ పనులు నిరాటంకంగా కొనసాగటానికి.. "కమిషనర్-టిపిఎస్" కీలకంగా సహకరిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. ఈ "ప్రణీత్" అక్రమ నిర్మాణానికి కాంగ్రెస్ నేత సిఫార్సులు ఉన్నాయని ఒకసారి, సీఎంవో సిఫార్సులు ఉన్నాయని పొంతనలేని సమాధానం అధికారుల కరెప్షన్‌కి నిదర్శనం..! ప్రస్తుతం రంగులు వేసే ప్రక్రియ శరవేగంగా జరుగుతుంది.. బయటవైపు తొందరగా రంగులు వేయమని, "కమిషనర్-టిపిఎస్" సలహాలు సూచనలు ఇచ్చినట్లు ఆరోపణలు వస్తుండగా.. పలుకుబడితో విధులు నిర్వర్తిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా కూడా అక్రమార్కులకు సూచించినట్లు సమాచారం.. రంగులు వేశారంటే అధికారులుకు రూ.లక్షలు ముట్టాయని అర్థ..! అంతేకాని అక్రమం సక్రమం ఎలా అవుతుందో లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ చెప్పాలి.. మల్లంపేట్ "ప్రణీత్" ఐదంతస్తుల అక్రమ నిర్మాణం, గండిమైసమ్మ చౌరస్తాలోని "రాంబాబు" అక్రమషెడ్డు విషయంలో సంబంధిత అధికారుల "లంచగొండితనం" బట్టబయలు చేస్తోంది..? దొంగలు దొంగలు ఊర్లు పంచుకోవడం అంటే ఇదేనేమో..? మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 21:

-2లో

## గిగ్ వర్కర్ల పాలసీపై సీఎం రేవంత్ రివ్యూ..

## అధికారులకు కీలక సూచనలు



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రతిపాదిత పాలసీపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం (జూలై 21) ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, వారికి ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలను కల్పించే విధంగా పాలసీ ఉండాలని అధికారులకు సూచించారు.ప్రతిపాదిత

-3లో

## దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- 214 మంది లబ్ధిదారులకు సాయం పంపిణీ

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఇళ్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం గాంధీనగర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన సోమవారం భూమిపూజ

-3లో



# బేరం కుదిరింది..?

## అప్పుడు కూల్చారు..! ఇప్పుడు కట్టనిస్తున్నారు..!



కూల్చేసిన ప్రణీత్ అక్రమ కట్టడంలో ప్రస్తుతం పనులు చేస్తున్న చిత్రం..



ప్రణీత్ అక్రమ నిర్మాణంలో పనులు వేగవంతం..

### అక్రమార్జనే లక్ష్యంగా టిపిఎస్ సంజునా విధులు..?

దుండిగల్ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాల పరంపర కొనసాగుతుంది.. టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా ముడుపులకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు గాగిల్లాపూర్, బౌరంపేట్, మల్లంపేట్, గండిమైసమ్మ చౌరస్తాలో రాంబాబు షెడ్డు..! ఇలా వందలాది అక్రమ నిర్మాణాలకు టౌన్‌ప్లానింగ్ అధికారి సంజున సహకరమే అంటూ ఆరోపణలు వస్తున్నాయి.. టిపిఎస్ సంజునా, కరీంనగర్‌కి చెందిన, కొందరు నేతల పలుకుబడి, అండ ఉందనే దీమాతో..! మున్సిపాలిటీని శాసిస్తుందని, ఎవరినీ లెక్కచేయదని, ఎలాంటి ప్రమాదకర అక్రమ నిర్మాణం అయినా సరే.. ముడుపులు ముట్టాయా..? ముఖ్యమంత్రి ఆదేశాలను కూడా, టిపిఎస్ సంజునా బేఖాతర్ చేస్తుందని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి..? ఎవరైనా నాయకులు ప్రశ్నిస్తే వెంటనే, చర్యలకు అడ్డు పడతున్నారని ప్రభుత్వ పెద్దలతో ఫోన్‌లు చేయిస్తుందని వినికిడి.. మరి మల్లంపేట్‌లో కూల్చేసిన ఈ ప్రణీత్ అక్రమ కట్టడాన్ని పూర్తి చేయించిన టౌన్‌ప్లానింగ్ అధికారినిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ ఇప్పటికైనా మేల్కోవాలి.. దుండిగల్ మున్సిపాలిటీలో సిఫార్సుల అరాచకాలు నిలిపివేయాలి..

**ఏది ఏమైతేనేమి దుండిగల్ మున్సిపల్ కమిషనర్- టౌన్‌ప్లానింగ్ అధికారి ప్రణీత్ బిల్డర్‌తో కుదుర్చుకున్న ఒప్పందం విజయవంతం అయిందనే చెప్పాలి.. కూల్చేసిన అక్రమ నిర్మాణంలో "స్లాబులు అతికించి" టౌన్‌ప్లానింగ్ అధికారి సలహా మేరకు, రంగులు వేయడం వేగవంతం చేస్తున్నారు.. కరెప్షన్ అధికారులపై తెలంగాణ ఏసీబి అధికారులు(అవినీతి నిరోధక శాఖ) దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు..**

కట్టడానికి అధికారులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు.. అధికారుల ధనదాహానికి ప్రజలని ప్రమాదంలో పెడుతున్నారు.. ఏం ఉద్ధరించడానికి స్పెషల్ ఆఫీసర్‌ను "సిడిఎంఎ" నియమించిందో కానీ..! అక్రమ నిర్మాణాల దోపిడి ప్రత్యేక అధికారి పరిధిలోకి రాదని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది.. గాడితప్పుతున్న అధికార యంత్రాంగం.. అంతా బహిరంగమే.. పాలకులు సరిగ్గా లేకపోతే..! అధికారుల బరితెగింపుకు ఇదో నిదర్శనం.. వివరణకు ఫోన్‌లో ప్రయత్నించినా, సమాధానం చెప్పలేక ఫోన్‌లు ఎత్తని, టౌన్‌ప్లానింగ్ అధికారి టిపిఎస్ సంజునా, ముడుపులకు మాత్రం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారని, అక్రమార్కుల ఫోన్‌లు మాత్రమే లిఫ్ట్ చేస్తారని ఆరోపణలు..!

### అప్పుడు కూల్చారు..! ఇప్పుడు కట్టనిస్తున్నారు..!

దుండిగల్ మున్సిపల్ కమిషనర్ అండ్ టౌన్‌ప్లానింగ్ అధికారి అధికారాని అడ్డు పట్టుకుని వసూళ్ళ దందాకు కౌంటర్ ఓపెన్ చేశారు..? ఉన్నతాధికారులకు వాటాలు వెళ్తుండటం, పండగలకు, పబ్బాలకు "సిడిఎంఎ" కార్యాలయం వాటా కింద, లక్షలు పంపిస్తారని సమాచారం.. అందుకే పై అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాల దందా "మూడు పూవులు ఆరు కాయలుగా" విరాజిల్లుతోంది..మల్లంపేట్ మాదాసు కాలనీలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా..! హెచ్ఎండిఏ 100 ఫీట్ల రోడ్డును ఆక్రమించి..! ప్రణీత్ బడా నిర్మాణ సంస్థ బరితెగింపుతో, సుమారు 500 గజాల్లో, యధేచ్ఛగా 5 అంతస్తుల అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులు "2024 జూలై 3న కూల్చేశారు".. ఇప్పుడు అదే అక్రమ కట్టడంలో బరితెగించి, ఇప్పుడు నిర్మాణ పనులు వేగవంతం చేస్తుంటే..! మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారి సహకారం హద్దు మీరుతోంది.. నెలనెలా వాటాలు పుచ్చుకునే, ఉన్నతాధికారుల మందలింపు కూడా లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి..

### చట్టాలు అమలు చేయరు..! చర్యలు తీసుకోరు..!

టిజి-బిపాస్ చట్టాలను అమలు చేయని, అధికారులు, అక్రమ నిర్మాణాలు ప్రోత్సాహించడంలో సిద్ధహస్తులు.. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియదా అంటే..! ఎవరైనా ఏం చెబుతారు.. నెల నెలా ఎవరి వాటాలు వారికి సీల్డ్ కవర్‌లో పంపిస్తుంటే..! అదేదో సినిమా టైటిల్ ఉంది తెలుసా, "డబ్బుంటే చేదెవరికి" చెప్పండి..! గతేడాది జూలై 3న మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల కూల్చివేతలతో, మూడు స్లాబులు గ్యాస్ కట్టర్‌లతో, కూల్చేసి, దృఢత్వం కోల్పోయిన, ప్రణీత్ అక్రమ కట్టడంపై "కమిషనర్-టిపిఎస్" లకు అంత ప్రేమ ఎందుకో ఉన్నతాధికారులు దృష్టి సారించాలి.. మల్లంపేట్ సర్వే నెం.172 మాదాసు రామచంద్ర కాలనీలోని..! ప్రణీత్ నిర్మాణ సంస్థ కామరాజు నరేంద్ర కుమార్‌కి చెందిన..!ప్లాట్ నెం.88, 89 లో సుమారు 500 గజాల్లో..! "స్టిల్ట్‌ం5" బహుళ అంతస్తుల అక్రమ కట్టడానికి, ఎలాంటి అనుమతులు తీసుకోలేదు.. అయినప్పటికీ టౌన్‌ప్లానింగ్ అండతో దర్జాగా ఐదంతస్తులకు గతేడాది స్లాబులు నిర్మించారు.. బాధ్యత లేని టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరు ఎలా ఉందో చూడండి..! ఏ మాత్రం బాధ్యత లేని టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా పత్రికల్లో వార్తా కథనాలు వస్తేకానీ స్పందించలేదు..! ఐదు అంతస్తులకు స్లాబులు వేసే క్రమంలో అధికారులు విధుల్లో లేరా..? లేకపోతే దుండిగల్ మున్సిపాలిటీ లేదా..? అదేంటో కానీ పత్రికల్లో వస్తేనే, అప్పుడే తెలిసినట్లు వ్యవహరించారు.. "2024 జూలై 3న" గ్యాస్ కట్టర్‌లతో స్లాబులు కూల్చేశారు.. ఈ చర్యల వ్యవహారం గత మున్సిపల్ కమిషనర్ హయాంలో జరిగింది.. అప్పటి నుండి ఏడాది పాటు పనులు చేపట్టలేదు.. అయితే కొత్త కమిషనర్ బాధ్యతల ఆత్రుత, మొట్టమొదట కలిసిన, ఆ కాంగ్రెస్ నేత కళ్ళలో ఆనందాన్ని చూడాలనే కుతూహలంతో..! మల్లంపేట్‌లో కూల్చేసిన ప్రణీత్ అక్రమ కట్టడాన్ని, నిర్మించుకునేందుకు కమిషనర్-టిపిఎస్ సహకరించారట..

- మొదటి పేజి తరువాయి

ప్రమాదకర అక్రమ కట్టడాలకి దుండిగల్ మున్సిపల్ అధికారుల సహకారం హద్దు మీరుతోంది.. కొందరు పదవుల్లేని నాయకుల సిఫార్సులతో "ప్రణీత్ అక్రమ నిర్మాణానికి" దుండిగల్ కమిషనర్ వెంకటేష్ నాయక్, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా బరితెగించి సహకరిస్తున్నారని విమర్శలు లేకపోలేదు.. మల్లంపేట్ సర్వే నెంబర్ 172 మాదాసు రామచంద్ర కాలనీ మీదుగా కాజీపల్లి దారి 100 ఫీట్ల రోడ్డులో.. ప్లాట్ నెం.88, 89లో ప్రణీత్ బిల్డర్స్ కామరాజు నరేంద్ర కమార్‌కి చెందిన అక్రమ




ప్రణీత్‌లో పనులు చేస్తున్నభవన నిర్మాణ కార్మికులు.. తాజా చిత్రం..



రంగులు వేస్తున్నది చూడవచ్చు..

# వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వసతిగృహాలను ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి





- **రాజ్ కుమార్ రెడ్డికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం**
- **క్యాతనపల్లి వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా హెూమం**

**నారాయణపేట పెన్ పవర్ జూలై 21:** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతనపల్లి గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగ ణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వసతిగృహాలను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సోమవారం ముఖ్య అతిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు దేవాలయ నిర్వాహకులు, పురోహితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణార్థం దేవాలయ ఆవరణలో హెూమాన్ని చేపట్టారు. దాతల సహకారంతో నిర్మించిన వసతిగృహాలను దేవాలయ నిర్వాహకులు, దాతలతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, దాతలు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోట్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, చల్లా వెంకటేష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, నర్సింహ, శ్రీనివాస్, అశోక్, మన్నె గోపాల్, ప్రవీణ్, విజయ్, రాజు, దాతలు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- మొదటి పేజి తరువాయి

చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం చింతకానిలో 214 మంది లబ్ధిదారులకు రెండో విడత పెండింగ్‌లో ఉన్న రూ.4.63 కోట్ల దళితబంధు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. దళితబంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నిధులతో ఏర్పాటు చేసిన యూనిట్లను విక్రయించడంతోపాటు ఇతరులు కొనుగోలు చేయడమూ నేరమేనని చెప్పారు. భారీ వర్షంలో సైతం భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో స్థానికులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యం, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## గిగ్ వర్కర్ల పాలసీపై సీఎం రేవంత్ రివ్యూ.. అధికారులకు కీలక సూచనలు

- మొదటి పేజి తరువాయి

పాలసీపై సీఎం రేవంత్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. పాలసీ గురించి అధికారులు సీఎంకు వివరించగా..

అనంతరం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ఆ బోర్డుకు ప్రభుత్వ ప్రాతినిథ్యం వహించేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్ లైన్?లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బోనాల ఊరేగింపులో ఎస్ఐ, కానిస్టేబుల్ పై దాడి..

# బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసు



**హైదరాబాద్ పెన్ పవర్:**బోనాల ఉత్సవాల్లో ఓ ఎస్ఐ ,కానిస్టేబుల్ ను చితకబాదారు బీఆర్ఎస్ కార్యకర్తలు. ఘటన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రామంతాపూర్ లో జులై 20న రాత్రి జరిగింది. తప్పించుకునేందుకు ప్రయత్నించిన పోలీస్ సిబ్బందిని వెంటాడీ మరీ విచక్షణ రహితంగా దాడి చేశారు.

బాధిత ఎస్ఐ వివరాల ప్రకారం.. బోనాల ఉత్సవాల్లో భాగంగా రామంతాపూర్లోని భరత్ నగర్ లో ఫలారమ్ బండీ కార్యక్రమానికి పోలీసులు బందోబస్తుకు వచ్చారు. అదే సమయంలో వేగంగా దూసుకొస్తున్న ఓ కారును పోలీసులు ఆపారు. ఆపిన వెంటనే కారులో ఉన్న ఆ వ్యక్తులు పారిపోయారు. . తర్వాత కాసేపటికి మద్యం తాగిన ఓ వ్యక్తి వచ్చి కారు తనదేనని పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. పోలీసులు అతడిని పట్టుకుని పోలీస్ స్టేషన్ కుతరలించారు. ఆ తర్వాత మరో 9 మంది వరకు వచ్చి తమ వ్యక్తిని ఎలా అరెస్ట్ చేస్తారంటూ ఎస్ఐ మధుతో వాగ్వాదానికి దిగారు. గల్లా పట్టుకుని చేతులు,కర్రలతో దాడి చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన కానిస్టేబుల్స్ పై కూడా దాడి చేశారు. తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఎస్ఐ,కానిస్టేబుల్స్ ను వెంటపడి మరీ దాడి చేశారు. ఈ మేరకు ఎస్ఐ మధు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో బీఆర్ఎస్ కార్యకర్తలు అనిల్, రామ్ రాజ్, లక్ష్మణ్,సాయితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఢిల్లీ వెళ్లిన రామచందర్ రావు ?..జేపీ నడ్డాతో బండి, ఈటల ఇష్యూ పై చర్చించే చాన్స్

- ఢిల్లీ వెళ్లిన బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు
- జేపీ నడ్డాతో బండి, ఈటల ఇష్యూ పై చర్చించే చాన్స్
- సోషల్ మీడియా పోస్టులు, నేతల వ్యాఖ్యలను పార్టీ అధినాయకత్వం ముందుంచనున్న బీజేపీ స్టేట్ చీఫ్?
- అంతర్గత విషయాలు ఎవరూ మాట్లాడొద్దని గతంలోనే చెప్పిన బీజేపీ జాతీయ నాయకత్వం
- నేతలపై క్రమశిక్షణా చర్యలుంటాయా..?
- ఇద్దరికి సర్ది చెప్పి సయోధ్య కుదుర్చుతారా?
- ఆసక్తికరంగా మారిన కాషాయ పార్టీ పరిణామాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** కమలం పంచాది హస్తనకు చేరింది. ఇద్దరు కీలక నేతల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న తరుణంలో బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు ఢిల్లీ విమానం ఎక్కడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మధ్య అంతర్గతంగా రగులుతున్న వివాదం రచ్చకెక్కింది. ఇద్దరి నేతల మధ్య విమర్శలు, కౌంటర్ల దాకా వెళ్లింది. అంతకు ముందే అంతర్గత విషయాలను పార్టీ నేతలెవరూ చర్చించవద్దంటూ జాతీయ నాయకత్వం కీలక ప్రకటన చేసింది. అయినా అటు కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఇటు ఈటల రాజేందర్ ఓపెన్ గానే విమర్శలు చేసుకోవడం గమనార్హం. తనపై కావాలని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నారని ఈటల ఆరోపిస్తుండగా.. పార్టీ కోసం పనిచేసే వారికే ప్రాధాన్యం ఉంటుందని, నేతల కోసం, వర్గాల కోసం పనిచేసే వారికి టికెట్లు దక్కవంటూ బండి సంజయ్ ప్రకటన చేశారు. బీజేపీ లైన్ కు విరుద్ధంగా వ్యవహరించిన ఈ నేతలపై చర్యలు తీసుకుంటారా..? లేదా ..? సర్ది చెప్పి సయోధ్య కుదుర్చుతారా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

### స్టేట్ చీఫ్ హోదాలో తొలిసారి

స్టేట్ చీఫ్ హోదాలో తొలిసారి ఢిల్లీ వెళ్లిన రాంచందర్ రావు బీజేపీ జాతీయ నాయకత్వాన్ని కలువనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను అధినాయకత్వానికి వివరించే అవకాశం ఉంది. ఈ క్రమంలో బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య తలెత్తిన వివాదాన్ని కూడా ప్రస్తావించే అవకాశం ఉంది. సోషల్ మీడియా పోస్టులు నేతలు చేసిన కామెంట్లను అధినాయకత్వం ముందుంచనున్నారని సమాచారం.

### అలా గీత దాటేస్తుండ్రు

అంతర్గత విషయాలను బయటమాట్లాడొద్దని ఇప్పటికే బీజేపీ జాతీయ నాయకత్వం రాష్ట్ర నేతలకు సూచించింది. అయినా ఎవరూ ఆగడం లేదు. రాజాసింగ్ కొంత కాలంపాటు రాష్ట్ర నేతలపై వ్యాఖ్యలు చేశారు. తర్వాత పార్టీకి రాజీనామా చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా పెద్ద చర్చకే దారి తీశాయి. పార్టీ నాయకులు ఎలా ఉండాలో చెప్పేశారు. రాజకీయాల్లో బురద అంటించుకోవాల్సిందేనని అన్నారు. ఆ తర్వాత బీజేపీ నాయకురాలు మాధవీలత కూడా గోషామహల్ నుంచి పోటీ చేస్తానంటూ ప్రకటించారు. దీనిపైనా పార్టీ నాయకత్వం అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకొంటున్న పార్టీలో నేతలు గీత దాటుతుండటం హాట్ టాపిక్ గా మారింది.

# మార్నింగ్ వాక్ చేస్తుండగా అస్వస్థత.. చెన్నై అపోలో ఆసుపత్రికి తమిళనాడు సీఎం స్టాలిన్



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సోమవారం ( జులై 21 ) మార్నింగ్ వాక్ చేస్తుండగా అస్వస్థతకు గురైన స్టాలిన్ చెన్నైలోని అన్నా సలైలోని గ్రీమ్స్ అపోలో ఆసుపత్రిలో చేరారు. మార్నింగ్ వాక్ చేస్తుండగా స్టాలిన్ కు కళ్ళు తిరగడంతో కుటుంబసభ్యులు ఆయనను ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం స్టాలిన్ కు చికిత్స కొనసాగుతున్నట్లు సమాచారం.మార్నింగ్ వాక్ చేస్తుండగా కళ్ళు తిరిగినట్లు అనిపించడంతో స్టాలిన్ ఆసుపత్రిలో చేరారని.. ఆయనకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని... ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు డాక్టర్లు. స్టాలిన్ కు అవసరమైన అన్ని పరీక్షలు చేశామని తెలిపారు డాక్టర్లు. ఈ మేరకు స్టాలిన్ ఆరోగ్యంపై హెల్త్ బులిటెన్ విడుదల చేశారు అపోలో హాస్పిటల్ డాక్టర్లు.ఇదిలా ఉండగా.. స్టాలిన్ సోదరుడు, ప్రముఖ నటుడు ఎంకే ముత్తు శనివారం ( జులై 19 ) అనారోగ్యంతో కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న 77 ఏళ్ళ ముత్తు చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కోలీవుడ్ లో నటుడిగా, గాయకుడిగా ముత్తు ప్రసిద్ధి. గత కొంతకాలంగా

సినీ రంగానికి దూరంగా ఉంటున్న ముత్తు శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు.

# బెట్టింగ్ యాప్స్ కేసులో సంచలనం: రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మికి ఈడీ నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు దర్యాప్తులో ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఇందులో భాగంగా విచారణకు రావాలంటూ నిందితులకు నోటీసులు జారీ చేసింది ఈడీ. నటులు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజు, మంచు లక్ష్మికి సోమవారం (జూలై 21) ఈడీ సమన్లు పంపింది. ఒక్కొరిని ఒక్కో తేదీన తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశించింది ఈడీ. 2025, జులై 23న దగ్గుబాటి రానా.. 2025, జూలై30న ప్రకాష్ రాజ్.. 2025, ఆగస్ట్6న విజయ్ దేవరకొండ.. 2025, ఆగస్ట్ 13న మంచు లక్ష్మిని విచారణకు రావాలని ఆదేశించింది.

కాగా, ప్రభుత్వం నిషేధించిన ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన ఆరోపణలపై హైదరాబాద్ మియాపూర్ పోలీస్ స్టేషన్?లో హీరోలు విజయ్ దేవరకొండ, దగ్గుబాటి రానా, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మీలపై గ్యాంబ్లింగ్ యాక్ట్ కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఈ కేసులోకి ఈడీ ఎంట్రీ ఇచ్చింది. ఈ మేరకు వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఎఫ్ఐఆర్ల ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసి ఈడీ దర్యాప్తు మొదలు పెట్టింది. పోలీసుల నుంచి ఈ కేసుకు సంబంధించిన వివరాలను సేకరించింది. మరిన్ని వివరాలు రాబట్టేందుకు నిందితులను విచారించాలని ఈడీ నిర్ణయించుకుంది. ఇందులో భాగంగానే నిందితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది. నటులు రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి వంటి స్టార్ యాక్టర్లకు ఈడీ నోటీసులు ఇవ్వడంతో ఈ కేసులో ఏం జరగబోతుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# రాజ్యసభలో టీడీపీ ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమాధానం

- పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- డీఎంఎఫ్ నిధులపై ప్రశ్నలు అడిగిన సానా సతీష్ బాబు
- వివిధ ప్రాజెక్టుల వివరాలు అందించిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) కింద సేకరించిన నిధులు, వాటి వినియోగంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వివరాలు వెల్లడించారు. టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, ముఖ్యంగా కాకినాడ జిల్లాలో డీఎంఎఫ్ నిధుల వినియోగం, ఖనిజాల వెలికితీత ద్వారా వచ్చిన ఆదాయంపై సమాచారం ఇచ్చారు. నేడు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎంఫ్ కింద సేకరించిన మొత్తం నిధులను, జిల్లాల వారీగా వివరాలు తెలియజేయాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అడిగారు. ముఖ్యంగా, కాకినాడలో వెలికితీసిన ఖనిజాల జాబితా మరియు వాటి నుండి వచ్చిన ఆదాయం, అలాగే డీఎంఫ్ నిధులను ఉపయోగించి అధిక ప్రాధాన్యత మరియు ఇతర ప్రాధాన్యతా రంగాలలో పూర్తయిన, కొనసాగుతున్న మరియు పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను కూడా అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో, కిషన్ రెడ్డి కాకినాడ జిల్లాలో డీఎంఎఫ్ కింద మంజూరైన ప్రాజెక్టుల వివరాలను అందించారు.

**కాకినాడలో డీఎంఎఫ్ ప్రాజెక్టుల పురోగతి:**

అధిక ప్రాధాన్యత ప్రాజెక్టులు: కాకినాడకు అధిక ప్రాధాన్యత కింద 125 ప్రాజెక్టులు మంజూరు కాగా, అందులో 59 పూర్తయ్యాయి. 9 ప్రాజెక్టులు రద్దయ్యాయి, మరియు 57 ప్రాజెక్టుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

ఇతర ప్రాధాన్యత ప్రాజెక్టులు: ఇతర ప్రాధాన్యతా రంగాల కింద మంజూరైన 169 ప్రాజెక్టులలో 10 పూర్తయ్యాయి, 121 రద్దయ్యాయి. మిగిలిన వాటిపై స్పష్టమైన సమాచారం లేదు.

**డీఎంఎఫ్ నిధుల కేటాయింపు – జిల్లాల వారీగా:**

2024–25 ఆర్థిక సంవత్సరంలో డీఎంఫ్ నిధుల కేటాయింపులో నంద్యాల, కడప జిల్లాలు ముందున్నాయి. నంద్యాల జిల్లాకు అత్యధికంగా రూ. 18.46 కోట్లు కేటాయించారు. ఆ తర్వాత కడప జిల్లాకు రూ. 15.17 కోట్లు కేటాయించారు. అతి తక్కువ నిధులు పొందిన జిల్లాలలో కృష్ణా, అల్లూరి సీతారామరాజు, మరియు విశాఖపట్నం ఉన్నాయి.

**కాకినాడ జిల్లాలో ఖనిజ ఆదాయం:**

కాకినాడ జిల్లాలో ఖనిజాల వెలికితీత మరియు తద్వారా లభించిన ఆదాయం వివరాలను కూడా కిషన్ రెడ్డి వెల్లడించారు. కాకినాడలో వెలికితీసిన లేటరైట్ ఖనిజం ద్వారా రూ. 36.86 కోట్ల ఆదాయం లభించిందని తన సమాధానంలో పేర్కొన్నారు.

# కులగణన, బీసీ రిజర్వేషన్లపై ..జులై 24న ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్



**హైదరాబాద్ పెన్ పవర్:** జులై 24న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్తారని చెప్పారు ఎంపీ మల్లు రవి. కులగణన సర్వేపై నిపుణుల కమిటీ నివేదికను రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు అందజేయనున్నారని చెప్పారు.. అనంతరం సాయంత్రం 5 గంటలకు కులగణన, బీసీ రిజర్వేషన్లపై ఇందిరా భవన్ లో కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తారని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై పార్లమెంట్ లో చర్చించాలని కోరనున్నారని తెలిపారు. పార్లమెంట్ లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరపాలని పట్టుబడితే పదే పదే సభను వాయిదా వేస్తున్నారని మల్లు రవి చెప్పారు. వాస్తవాలు దేశ ప్రజలకు తెలియజేయాలని తాము కోరామన్నారు. దీనిపై ప్రధాని మోదీ ఎందుకు నోరు మెదపరని ప్రశ్నించారు. సీఎం రేవంత్ పై ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను అధిష్టానం పరిశీలిస్తోందన్నారు. ఏవైనా అభ్యంతరాలుంటే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలి కానీ.. బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు.

# ATC సెంటర్లు, తెలంగాణ రైజింగ్ 2047పై.. సీఎం రేవంత్ , మంత్రి వివేక్ వెంకట స్వామి రివ్యూ



**హైదరాబాద్ పెన్ పవర్:** అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ (ATC), తెలంగాణ రైజింగ్-2047 పై సచివాలయంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ మీటింగ్ కు మంత్రి వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**నియోజకవర్గానికో ఏటీసీ సెంటర్**

రాష్ట్రంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుపై గతేడాది టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. రాష్ట్రంలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాలని ఒప్పందంలో నిర్ణయించారు. వాటికి అదనంగా ఐటీఐలు లేని నియోజకవర్గాల్లో ఒకటి చొప్పున ఏటీసీలను ఏర్పాటు చేయాలని డిసైడయ్యారు. వాటిలో భాగంగా 46 ఏటీసీలను ఏర్పాటు చేయనుంది. ఒక్కో కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం, టీటీఎల్ కలిపి రూ. 45.15 కోట్ల చొప్పున ఖర్చు చేయనున్నారు. మొత్తం 46 కేంద్రాలకు రూ. 2076.90 కోట్లు ఖర్చవుతుండగా, వీటిలో టీటీఎల్ కంపెనీ రూ. 1426.46 కోట్లు (86 శాతం), రాష్ట్ర ప్రభుత్వం రూ. 650.44 (14 శాతం) కోట్లు ఖర్చు భరించనున్నాయి. పదో తరగతి పరీక్ష పాస్ అయితే చాలు ఏటీసీల్లో జాయిన్ అయ్యే అవకాశం ఉండడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు లాభం చేకూరనుంది.

# పిడుగు పాటు మరణాలపై FIR నమోదు చేసి ఆర్థిక సహాయం అందించండి: సీఎం రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** వర్షం పడితే హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. సోమవారం (జూలై 21) వర్షాలు, వైరల్ ఫీవర్స్, పంటల సాగు, ఎరువులు, రేషన్ కార్డుల పంపిణీ పురోగతిపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అన్ని హాస్పిటల్స్ లో వైరల్ ఫీవర్స్ మెడిసిన్స్ అందుబాటులో ఉండాలన్నారు. గవర్నమెంట్ ఆసుపత్రులను కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. హైదరాబాద్?లో వర్షాలు ఎక్కువ పడితే అధికారులు అలర్ట్?గా ఉండాలని, వాటర్ లాగింగ్ పాయింట్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని చెప్పారు. వర్షాలకు సంబంధించిన సమాచారం ముందే తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రై సిటీ కమిషనర్లతో హైదరాబాద్ కలెక్టర్ కో ఆర్డినేట్ చేసుకోవాలన్నారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు సిటీ కమిషనర్లు కూడా గ్రౌండ్ పర్యవేక్షించాలని చెప్పారు.జిల్లాల్లో పిడుగు పాటు మరణాలు ఎక్కువ అయ్యాయని.. పిడుగులకు సంబంధించి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. పిడుగు పాటు మరణాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. జిల్లా పరిధిలోని ఐఏఎస్ అధికారులు గ్రౌండ్?లో పని చేయాల్సిందేనని.. కలెక్టర్ల కార్యాచరణ రిపోర్టు రోజు తనకు పంపాలని ఆదేశించారు.

# షుగర్ ఉందని.. రాత్రి పూట భోజనం మానేశారా.. ఏం జరుగుతుందో తెలుసుకోండి




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజుల్లో ఎక్కువ మంది ఊబకాయంతో బాధపడుతున్నవారే. జంక్ ఫుడ్ తినే అలవాట్లు వచ్చిన తర్వాత ఇంట్లో తినటం బొత్తిగా మానేశారనే చెప్పాలి. ఏదైనా ఆర్డర్ చేసుకోవడం.. నిమిషాల్లో తెప్పించుకుని తినటం జరుగుతూనే ఉంది. శారీరక శ్రమ తగ్గి.. అడ్డమైన ఫుడ్ తినే అలవాట్లు ఎక్కువయ్యాయి. దీంతో బరువు పెరిగి పోతున్నారు. ఒకానొక సందర్భంలో సన్నబడాలంటే చాలా కష్టమైన పనిగా రియలైజ్ కావాల్సి వస్తోంది. అయితే సన్నబడేందుకు సాయంత్రం తినటం మానేస్తే సరిపోతుంది అని డిన్నర్ స్కిప్ చేస్తున్నారు. అధిక బరువుతో ఇబ్బంది పడే చాలా మంది.. సన్నబడాలని ఉదయం లేదా సాయంత్రం ఏదో ఒక పూట ఆహారాన్ని మానేస్తుంటారు. బ్రేక్ ఫాస్ట్ ముఖ్యం.. డిన్నర్ చేయకపోయిన పర్లేదు అని కొందరు అనుకుంటే.. బ్రేక్ ఫాస్ట్ చేయకుండా డైరెక్ట్ లంచ్.. నైట్ డిన్నర్ చేస్తే సరిపోతుందని కొందరు అనుకుంటుంటారు. రాత్రిపూట పడుకునేదే కదా.. తినకపోయినా పర్లేదు అనుకునే మైండ్ సెట్ ఉన్నవాళ్లకు డాక్టర్లు ఆశ్చర్యపోయే సీక్రెట్స్ చెబుతున్నారు.

# పాపం పిల్లలు.. చదువుకుంటూనే చనిపోయారు: బంగ్లా విమాన ప్రమాదంలో 19కి చేరిన మృతుల సంఖ్య




**హైదరాబాద్ పెన్ పవర్:** ఢాకా: భారత పొరుగు దేశం బంగ్లాదేశ్?లో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ఫ్లైట్ క్రాష్?లో చనిపోయిన వారి సంఖ్య 19కి చేరింది. మరో 70 గాయపడి వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇందులో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

ఇప్పటి వరకు చనిపోయిన 19 మందిలో చాలా మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. చదువుకోవడానికి స్కూల్?కు వెళ్లి ఊహించని విపత్తులో తమ పిల్లలు చనిపోవడంతో మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆసుపత్రి మార్చురీల వద్ద పిల్లల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధించిన తీరు అక్కడున్న వారందరిని కంటతడి పెట్టించింది. కాగా, బంగ్లాదేశ్ రాజధాని ఢాకా సిటీ నార్త్ ఏరియాలో మైల్ స్టోన్ స్కూల్ అండ్ కాలేజీ ఉంది. ఇది చాలా పెద్ద క్యాంపస్. ఇక్కడ వందల మంది స్టూడెంట్స్ చదువుతూ ఉంటారు. 2025, జూలై 21వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాల సమయంలో.. బంగ్లాదేశ్ ఎయిర్ ఫోర్స్?కు చెందిన పైలెట్ శిక్షణ విమానం జెట్ %ఫ్– 7దీజ×%.. ఒక్కసారిగా కాలేజీ క్యాంపస్?లోకి దూసుకొచ్చింది. 10 అంతస్తుల కాలేజీ బిల్డింగ్ మూడో అంతస్తును ఢీకొట్టి.. కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున శబ్దాలు వచ్చి పేలిపోయింది. ఈ ఘటనలో స్పాట్?లోనే ఒకరు చనిపోయినట్లు కాలేజీ సిబ్బంది వెల్లడించారు. చాలా మంది గాయపడ్డారని.. వాళ్లను ఆస్పత్రులకు తరలించినట్లు వెల్లడించారు అధికారులు. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుంచి ఈ జెట్ విమానం.. మధ్యాహ్నం ఒంటి గంట 6 నిమిషాలకు టేకాఫ్ అయ్యింది. 24 నిమిషాలు గాల్లో తిరిగిన తర్వాత.. ఢాకా సిటీకి ఉత్తరం వైపున ఉన్న కాలేజీ క్యాంపస్?లోని బిల్డింగ్?ను ఢీకొట్టి.. పేలిపోయినట్లు ఎయిర్ పోర్ట్ సీనియర్ అధికారి ప్రకటించారు.

ఈ విషాద ఘటనపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందించాలని.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను ప్రభుత్వం దర్యాప్తు చేస్తుందని తెలిపారు. ఈ ఘటన దేశానికి తీవ్ర దుఃఖం కలిగించే క్షణమని అభివర్ణించారు. మృతులకు నివాళిగా మంగళవారం (జూలై 22) జాతీయ సంతాప దినంగా ప్రకటించామని తెలిపారు.

# కొనసాగనున్న వెండి ర్యాలీ.. రేటు పెరగటానికి వెనుక ఉన్న 5 కారణాలివే..




**హైదరాబాద్ పెన్ పవర్:** వెండి... ఈ లోహం ఎప్పుడూ బంగారానికి ఒక ప్రత్యామ్నాయంగానో, లేదా "పేదల బంగారం" గానో మాత్రమే పరిగణించబడేది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, వెండి తన అసలు శక్తిని చాటుకుంటోంది. మహమ్మారి ప్రారంభమైన తర్వాత కనిష్ట స్థాయిల నుండి వెండి ధరలు ఏకంగా 3.5 రెట్లు పెరిగి, బంగారాన్ని కూడా అధిగమించాయి. అయితే ఈ పెరుగుదల తాత్కాలికమైనది కాదంటున్నారు నిపుణులు.

**పారిశ్రామిక డిమాండ్ పెరుగుదల..**

ప్రస్తుత కాలంలో వెండి కీలక పాత్ర పోషిస్తోంది. కేవలం కేవలం నగలు, నాణేలకే పరిమితం కాలేదు. ఇది ఒక ముఖ్యమైన పారిశ్రామిక లోహంగా ప్రస్తుతం వినియోగంలో ఉంది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్ ఉత్పత్తిలో వెండి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులపై పెరుగుతున్న ఆందోళనలు, పునరుత్పాదక ఇంధన వనరుల పట్ల పెరుగుతున్న ఆసక్తి సోలార్ ఎనర్జీ రంగానికి భారీ ఊతం ఇస్తున్నాయి. ఈ సోలార్ ప్యానెల్స్ తయారీలో వెండి ఒక వాహకంగా ఉపయోగించటంతో పాటు.. ఈవీల్లో కూడా అనేక ఎలక్ట్రానిక్ కాంపోనెంట్లలో వెండిని విస్తృతంగా వాడతారు. ఈ రెండు రంగాలు వేగంగా విస్తరిస్తుండటంతో, వెండికి డిమాండ్ అంచనాలకు మించి పెరుగుతోంది.

**సరఫరా కొరత–మైనింగ్ సవాళ్లు..**

వెండి ఉత్పత్తికి కొన్ని పరిమితులు ఉన్నాయి. వెండిని ఎక్కువగా రాగి, సీసం, జింక్ తవ్వకాల సమయంలో ఉప–ఉత్పత్తిగా పొందుతుంటారు. అందువల్ల ప్రత్యేకంగా వెండి కోసం గనులను తవ్వడం తక్కువ. ప్రధాన లోహాల ఉత్పత్తిలో తగ్గుదల లేదా స్తబ్దత ఉన్నప్పుడు.. అది వెండి సరఫరాను కూడా ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న గనుల్లో ఉత్పత్తి ఖర్చులు పెరగడం సరఫరాపై ఒత్తిడిని పెంచుతోందని తెలుస్తోంది. పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం వెండి ధరల్లో ర్యాలీకి ప్రధాన కారణం అయ్యింది.

**ద్రవ్యోల్బణం..**

చారిత్రాత్మకంగా గోల్డ్ అండ్ సిల్వర్ ద్రవ్యోల్బణం నుంచి రక్షణగా పనిచేస్తున్నాయి. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు లేదా ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి నెలకొన్నప్పుడు.. ఇన్వెస్టర్లు తమ సంపదను రక్షించుకోవడానికి భౌతిక ఆస్తుల వైపు మొగ్గు చూపుతారు. వెండి దాని విలువను నిలబెట్టుకోవడంలో, కొన్నిసార్లు ద్రవ్యోల్బణాన్ని మించి రాబడులను ఇవ్వడంలో సమర్థతను చూపించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో హెచ్చుతగ్గులు కొనసాగుతున్నందున, వెండి ఒక సురక్షితమైన పెట్టుబడిగా ముందుకు సాగుతోంది.

**పెరుగుతున్న రిటైల్ ఇన్వెస్టర్ల సంఖ్య..**

గత కొన్ని సంవత్సరాలుగా సిల్వర్ %జుఖీ%లు, వెండి కాయిన్స్, సిల్వర్ బార్స్ కొనుగోలులో రిటైల్, సంస్థాగత పెట్టుబడిదారుల ఆసక్తి పెరిగింది. అటు పారిశ్రామికంగా అలాగే ఇటు రిటైల్ వినియోగం పెరుగుదల పెట్టుబడిదారులను ఆకట్టుకుంటోంది.

**గోల్డ్ కంటే అందుబాటులో ధరలో సిల్వర్..**

పేదల బంగారంగా చెప్పుకునే వెండి చారిత్రాత్మకంగా.. ఒక ఔన్సు బంగారం కొనడానికి ఎంత వెండి అవసరమో తెలిపే బంగారం–వెండి నిష్పత్తి ఒక ముఖ్యమైన సూచిక. ఈ నిష్పత్తి సాధారణంగా 60-80 మధ్య ఉంటుంది. అయితే కొన్నిసార్లు ఇది 100కి పైగా పెరిగినప్పుడు, వెండి బంగారంతో పోలిస్తే తక్కువ అంచనా వేయబడిందని సూచిస్తుంది. ప్రస్తుతం ఈ నిష్పత్తి హెచ్చుతగ్గులకు లోనవుతున్నప్పటికీ.. చారిత్రక సగటు కంటే ఎక్కువ ఉన్నప్పుడు, వెండికి తిరిగి పటిష్టమయ్యే అవకాశం ఉందని సూచిస్తుంది. బంగారం కంటే తక్కువ ధరకు లభ్యం కావడం కూడా చాలా మంది పెట్టుబడిదారులకు వెండి కొనుగోళ్ల వైపు ఆకట్టుకుంటోంది.

# పిక్నిక్‌కు వెళ్తే ఇలాంటి పనులు చేయకండి.. ఫ్రెండ్స్ చూస్తుండగా.. చెప్పు కోసం ప్రాణాలు పోగొట్టుకున్నాడు



**హైదరాబాద్ పెన్ పవర్:**పిక్నిక్ కు వెళ్లినపుడు ఊహించని ఇన్సిడెంట్స్ జరుగుతుంటాయి. ఫ్రెండ్స్ తో సరదాగా గడుపుతున్న సమయంలో అనుకోని ఘటనలతో స్టూడెంట్స్ గల్లంతైన సందర్భాలు చాలా ఉన్నాయి. సెల్ఫీల కోసం కొందరు, ఫోటీల కోసం కొందరు రిస్క్ లో పడుతుంటారు. కొందరు సాహసం చేయాలని ట్రై చేసి ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటుంటారు. అలాంటి ఘటనే ఇది. చెప్పు కోసం నీటి ప్రవాహంలో పడిపోయి ప్రాణాలు కోల్పోయిన ఇన్సిడెంట్ మధ్యప్రదేశ్ లో జరిగింది. ఈ వీడియో చూస్తే ఇలా కూడా చనిపోతారా..? అనిపిస్తుంది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

వివరాల్లోకి వెళ్తే.. సోమవారం (జులై 21) సెయొనీ జిల్లాలో ఐదుగురు ఫ్రెండ్స్ కలిసి పిక్నిక్ కు వెళ్లారు. అందులో ఆయుష్ అనే స్టూడెంట్ చెప్పు జారి నీళ్లలో పడిపోయింది. అయితే ఆ స్లిప్పర్ ను తీసుకునేందుకు ఆయుష్ కర్రతో విశ్వప్రయత్నం చేశాడు. ఒకవైపు ఫ్రండ్స్ రాళ్లు విసురుతూ ఆ చెప్పును దరికి దగ్గరగా వచ్చేలా ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు ఆయుష్ ఆ కర్రతో చెప్పును అందుకునే ప్రయత్నం చేస్తున్నాడు. నీళ్లలో తేలి ఆడుతున్న ఆ స్లిప్పర్ కర్రకు అందినట్లే అంది మిస్ అవుతుండటం వీడియోలో చూడవచ్చు. అయితే అటువైపు నుంచి ఫ్రెండ్ రాళ్లతో కొడుకు చెప్పును దొరికించుకోవాల్సిందిగా అరుస్తున్నారు. కర్రతో చెప్పును పట్టుకునే చేస్తూ ఉండగా అది ప్రవాహంలో కొట్టుకుపోసాగింది.

దీంతో ఆయుశ్ ఇంకాస్త ముందుకెళ్లి ఆ స్లిప్పర్ ను కర్రతో పట్టుకోబోయే ప్రయత్నం చేశాడు. వేగంగా నీళ్లలో వెళ్తున్న చెప్పును పట్టుకునేందుకు స్పీడ్ గా మరికాస్త ముందుకెళ్లిన ఆయుశ్.. దగ్గరికి వెళ్లి ఆల్మోస్ట్ అందుకున్నాడు. కానీ కాలు జారీ, బ్యాలెన్స్ తప్పి నీటి ప్రవాహంలో పడిపోయాడు. అంతే సంగతులు.. ఫ్రెండ్స్ ఎంత అరిచినా.. ఏడ్చినా ఆయుశ్ తిరిగి రాలేదు. మరుసటి రోజు ఆయుశ్ బాడీని పోలీసులు రికవర్ చేసుకున్నారు. 20 ఏళ్ల ఆయుశ్ తన ఐదుగురి ఫ్రెండ్స్ తో కలిసి పిక్నిక్ కు వెళ్లాడు.. చెప్పు నీళ్లలో పడటంతో తీసుకునే ప్రయత్నంలో నదిలో పడి చనిపోయాడని పోలీసు అధికారి పూజా చౌక్సే తెలిపారు.

# పవన్ మనసు మారిందా.. ఆ పదవి కోసం మరో పేరు పరిశీలిస్తున్నారా?




**హైదరాబాద్ పెన్ పవర్:**జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పార్టీని విస్తరించుకోవాలని చూస్తున్నారు. 21 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. ఇద్దరు ఎమ్మెల్సీలున్నారు. అయితే ఆయన రాజ్యసభ పదవిలో మాత్రం ఎవరూ లేరు. త్వరలో భర్తీ అయ్యే రాజ్యసభ పోస్టుల్లో జనసేనకు ఒక పోస్టును కేటాయించాలని ఇప్పటికే చంద్రబాబు నాయుడు ముందు తన ప్రతిపాదన ఉంచినట్లు తెలిసింది. తద్వారా రాష్ట్ర, కేంద్ర ఉభయ సభల్లోనూ జనసేనకు ప్రాతినిధ్యం లభిస్తుందని భావిస్తున్నారు. త్వరలో కొన్ని రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి.

**వచ్చే ఏడాది నలుగురు...**

వచ్చే ఏడాది నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో వైసీపీకి చెందిన పరిమళ నత్వాని, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, టీడీపీకి చెందిన సానా సతీష్ బాబులు 2026 జూన్ 21న పదవీ విరమణ చేయనున్నారు. అంటే మరో ఏడాదిలో నాలుగు రాజ్యసభ సభ్యుల పదవులు ఖాళీ కానున్నాయి. ఇందులో టీడీపీకి చెందిన సానా సతీష్ బాబుకు తిరిగి రాజ్యసభ పదవి దక్కే అవకాశముంది. వైసీపీకి ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి ఒక్క పోస్టు కూడా రాదు. దీంతో మిగిలిన మూడింటిలో బీజేపీ, టీడీపీ, జనసేన మూడు పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

**లింగమనేనికి అనుకున్నా...**

నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నా అందులో టీడీపీది ఒకటి ఉండటంతో దానిని వదిలేయగా మిగిలిన మూడింటిలో ఒకటి తమకు ఇవ్వాలని ఇటీవల చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంలో అమిత్ షా చెప్పినట్లు సమాచారం. ఆ సమావేశం తర్వాతనే పవన్ కల్యాణ్ కూడా తమ పార్టీకి ఒకటి కేటాయించాలని కోరడంతో మొత్తం ఖాళీ అయ్యే నాలుగు స్థానాల్లో రెండింటిలో టీడీపీ, బీజేపీ, జనసేన చెరి ఒకటి స్థానాలను తీసుకోవాలన్న ఒప్పందం దాదాపు ఖరారయినట్లు తెలిసింది. అయితే మొన్నటి వరకూ జనసేన నుంచి లింగమనేని రమేష్ అనే ప్రచారం నడిచింది. అయితే లింగమనేని రమేష్ కు టీడీపీ నుంచి ఇవ్వాలని పవన్ కోరినట్లు తెలుస్తోంది.

**మరొక వ్యక్తికి...**

తమ పార్టీ నుంచి మరొకరిని రాజ్యసభకు పంపుతామని పవన్ కల్యాణ్ చెప్పినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ పేరును జనసేన నుంచి పంపినా జనాలు మాత్రం అతనిని తెలుగుదేశం అభ్యర్థిగానే భావిస్తారని, అందుకే తమ పార్టీకి చెందిన వారికే ఇవ్వాలని పవన్ కల్యాణ్ అనుకుంటున్నట్లు సమాచారం. తూర్పు గోదావరి జిల్లా నుంచి బలమైన నేతను రాజ్యసభకు ఎంపిక చేయాలని కూడా పవన్ కల్యాణ్ ప్రాధమికంగా నిర్ణయించారని తెలిసింది. అయితే మరొక ఆలోచన కూడా చేస్తున్నారట. నాగబాబును రాజ్యసభకు పంపి, ఎమ్మెల్సీ స్థానాన్ని మరొకరికి అప్పగించే యోచనలో కూడా జనసేనాని ఉన్నారని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాల్సి ఉంది.

# ట్రాఫిక్ అంటే ఇదీ : ఫ్రెండ్‌ను విమానం ఎక్కించాడు.. వాళ్లు దుబాయ్‌లో దిగారు.. అతను ఇంటికి చేరలేదు..!




**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగళూరు ట్రాఫిక్ కష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఇంచు ఇంచు కదులుతూ ఇంటికెళ్లేటప్పటికి ఒంట్లో ఓపికతో పాటు.. వాహనంలో ఇంధనం ఆవిరైపోతున్న పరిస్థితుల గురించి చాలా మంది వాహనదారులు తమ కష్టాలను సోషల్ మీడియాలో పంచుకుంటూనే ఉన్నారు. తమ సగం జీవితం, జీతం ఈ ట్రాఫిక్ లోనే సరిపోతోందంటూ చాలా సార్లు బెంగళూరులోని ప్రజలు తమ కష్టాలను మ్నెరపెట్టుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఒక బెంగళూరీ తనకు జరిగిన అనుభవాన్ని ఇన్‌స్టాలో పోస్ట్ చేయటం తెగ వైరల్ అవుతోంది. అతను తన స్నేహితురాలిని బెంగళూరులో విమానం ఎక్కించటానికి వెళ్లాడు. ఆమెను దుబాయ్ ఫ్లైట్ ఎక్కించి మనోడు ఇంటికి బయలుదేరాడు. అయితే తన ఫ్రెండ్ దుబాయ్ చేరుకుందని.. కానీ తాను మాత్రం బెంగళూరు మహా ట్రాఫిక్ లో చిక్కుకుపోయానని చెప్పాడు. ఇది చూస్తున్న వారు బెంగళూరు రోడ్లపై ఇంటికి చేరుకోవటం కంటే విమానంలో దుబాయ్ వెళ్లటానికే తక్కువ సమయం పడుతుందని అంటున్నారు. గంటలకు గంటలు ఇంచు ఇంచు కదులుతూ నగరంలోని ట్రాఫిక్ లో ప్రయాణం నరకంగా మారుతోందని దీనిని చూసిన వారు చెబుతున్నారు. తనకు కూడా ఇలాంటి ఘటన జరిగిందంటూ మరో వ్యక్తి పోస్ట్ చేశారు. తన తల్లిదండ్రులు విమానాశ్రయంలో సెండాఫ్ ఇచ్చి ఇంటికి బయలుదేరారని.. తాను ఢిల్లీ చేరుకున్నంత సమయం వాళ్లు ఇంటికి చేరటానికి పట్టిందని చెప్పాడు. ఒక వ్యక్తి మాత్రం దీనిపై స్పందిస్తూ కావాలని మనుషుల అటెన్షన్ గ్యాథర్ చేసేందుకు చేసిన పోస్ట్ ఇది అంటూ కొట్టిపడేశారు. విమానాశ్రయం నుంచి హెబ్బల్ చేరటానికి 6 గంటలు ఎలా పడుతుందని ప్రశ్నించారు. అంతర్జాతీయ విమాన ప్రయాణానికి పట్టే సమయం ఎక్కువని చెప్పారు. అయితే మ్నొత్తానికి బెంగళూరు ట్రాఫిక్ కష్టాల గురించి నగరంలోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

# మరో 681 మంది డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్తగా 681 మంది డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్ మంజూరు చేసింది ప్రభుత్వం. ఈ మేరకు మంత్రి సీతక్క ఫైల్ పై సంతకం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 4011 మంది డయాలసిస్ పేషెంట్లకు సామాజిక పెన్షన్లు అందేవి. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4029 మంచి డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్ల మంజూరు చేస్తోంది. తాజాగా మరో

681 మంది డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్లు మంజూరు చేసింది ప్రభుత్వం. పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న 681 మంది డయాలసిస్ పేషంట్లను ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా గుర్తించింది ప్రభుత్వం. ఈ 681 మంది డయాలసిస్ పేషెంట్ల వెరిఫికేషన్ పూర్తి చేసిన తర్వాత పెన్షన్లను మంజూరు చేసింది సెర్ప్. 681 మంది డయాలసిస్ పేషెంట్లలో, అత్యధికంగా హైదరాబాద్ లో 629 మంది చికిత్స పొందుతున్నారు. మిగిలిన అన్ని జిల్లాల్లో కలిపి 52 మంది పేషెంట్లు చికిత్స పొందుతున్నారు . పూర్తిస్థాయిలో పనిచేసుకోలేకపోవడంతో వారి ఆరోగ్య, ఆర్థిక పరిస్థితుల కారణంగా పెన్షన్ మంజూరు చేసింది ప్రభుత్వం. ఆగస్ట్ నుంచి డయాలసిస్ పేషెంట్లు పెన్షన్ అందుకోనున్నారు కొత్త పింఛన్ దారులు. ఒక్కొక్కరు నెలకు రూ. 2016 పెన్షన్ అందనుంది.

# ఆధ్యాత్మికం: జ్ఞానం అంటేఏమిటి.. దానిని ఎలా పొందాలి.. శ్రీకృష్ణుడు అర్జుడికి చెప్పింది ఇదే.!

**హైదరాబాద్ పెన్ పవర్:**జీవించి ఉన్నంత కాలం విధ్యుక్తకర్మని ఆచరిస్తూనే ఉండాలని, స్వధర్మాన్ని, నిర్వర్తిస్తూనే ఉండాలని బోధించాడు శ్రీకృష్ణుడు. దాని కోసం చేయవలసిన పని ఏది అనేది తెలుసుకోగల జ్ఞానం ఉండటం అవసరం. అందుకని అటువంటి జ్ఞానం అందిస్తూ దానికి ఉపోద్ఘాతంగా కొన్ని మాటలుచెప్పాడు.




ముఖ్యమైన విషయాన్ని బోధించటానికి ముందు వినటానికి సంసిద్ధం చేయాలి కదా . ఈ విషయంలో ప్రవేశించటానికి ముందు దాని ఘనతని చెపితే మరింత శ్రద్ధగా వింటారు. అర్జునుణ్ణి నెపంగా చేసుకుని సర్వమానవాళిని కర్తవ్యోన్ముఖులను చేస్తున్నాడు. జగద్గురువు శ్రీ కృష్ణుడు.ఇది పురాతనమైన యోగము అంటాడు. యోగము అంటే ఏమిటో చక్కని నిర్వచనం ఇవ్వనే ఇచ్చాడు కదా. “కర్మను కౌశలం” అని పనులలో నేర్పరితనం. ఏ పని అనే దగ్గర నుండి ఎప్పుడు, ఎట్లా చెయ్యాలి అనే దాకా.... అన్నీ కలిసి వచ్చే విధంగా ప్రయోజనమనే ఒకే ఒక లక్ష్యం సాధించే విధంగా చేయటం.... ముందు లక్ష్యం ఏమిటో నిర్ణయించుకోవటం ప్రధానం... ఇదే చాలా మందికి తెలియనిది. పని చేస్తూనే అది. తనని బంధించకుండా చూసుకోవటం.. ఈ జ్ఞానం చాలా ప్రాచీనమైనది. ఎంత? అంటే....సూర్యుడికి నేను ఉపదేశించాను. ఆ వివస్వంతుడు మనువుకి చెప్పాడు. మనువు ఇక్ష్వాకుకి ఉపదేశించాడు. ఇట్లా పరంపరగా అంటే ఒకరినుండి మరొకరికి అందిన యోగవిద్య సృష్టిలోని ప్రతి అణువులోను మేలుకొనటం చేత ప్రతి అణువు ‘నేను’ అనే మెలకువతో వేరు వేరుగా అస్తిత్వాన్ని పొందాయి. ఆ కారణంగా కాలక్రమంలో యోగము (కలిసి ఉండే స్థితి) వివిధత్వంలోకి నష్టమయింది. నాచే ఉచ్ఛరించబడిన ఈ పురాతన యోగం నాకు సఖుడవు. భక్తుడవు కనుక నీకు ఉపదేశించాను.” అంటాడు శ్రీ కృష్ణుడు.కృష్ణుడు ఇప్పటివాడు. సూర్యుడు ప్రపంచం ఏర్పడినప్పటి నుండి ఉన్నవాడు. ఇదెలా సాధ్యం?

ప్రతి జీవిలోను ‘నేను’ అని చెప్పబడే ప్రజ్ఞ ఒకటి ఉంటుంది. మిగిలినవి అంటే ఇంద్రియాలు, అవయవాలు భావనలు మొదలైనవి ‘నావి’ అనబడతాయి. ఇవన్నీ కలిపితేనే జీవి.

మనిషిలో లాగానే ఇవన్నీ ప్రతి అణువులోను. భూగోళంలోను, సూర్యుడిలోను కూడా ఉంటాయి. ఇంద్రియాలకి అవయవాలకి కేంద్రస్థానం ‘నేను’ అయినట్టే, గోళాలకి అవి దేనిచుట్టూ తిరుగుతూ ఉంటాయో ఆ సూర్యుడు కేంద్రం. మొత్తానికి ఆధారం సూర్యగోళంలో మేల్కొన్న ‘నేను’ సర్వానికి ఆధారం. గ్రహాలు, గోళాలు, వాటిలో జీవులు పుట్టటానికన్నా ముందే సూర్యుడు పుట్టటం, సూర్యుడిలో ‘నేను’ అనే ప్రజ్ఞ మేల్కొనటం జరిగింది. అందుకే ‘నేను’ అనే ప్రజ్ఞకి అధిపతి, జీవులలో ‘నేను’ అనే భావన కలగటానికి కారకుడు సూర్యుడు.మొట్టమొదట సూర్యుడికి ఉపదేశం చేసి అతడిలో ‘నేను’ అనే ప్రజ్ఞను మేల్కొన చేసినది “నేను” అని చెప్పాడు కృష్ణుడు.

ఇక్కడ “నేను” అంటే కృష్ణుడు అని అర్థం చెప్పుకుంటే పొరపాటు పడినట్టే.ఈ విశ్వమంతా అంతర్యామిగా వ్యాపించిన ‘ఆత్మన్’ అని సంస్కృతంలో వ్యవహరింపబడే ‘నేను’అనే ప్రజ్ఞ సూర్యుడిలో మేల్కొన్న నేను అనే ప్రజ్ఞ సూర్యుడి వికాసంగా వ్యాప్తి చెందేట్టు చేశాడట. వ్యాపించిన వికాసంలో నేనుగా ఉన్న సూర్యుడు వివస్వంతుడుగా ఉండటాన్ని ఉపదేశంగా పొందాడు.

వివస్వంతుడు అంటే అనేక విధాలుగా ఉండటం కోసం వెలుగులని దారాలుగా తీసి, తన చుట్టూ వస్త్రంగా అల్లుకొన్నవాడు అని అర్థం ..ఇట్లా తన చుట్టూ అల్లుకొన్న దారాల ఉండ మాదిరిగా సూర్యుడికి గోళాకారం ఏర్పడింది.. సూర్యుడికి తన సౌర కుటుంబానికి సంబంధించిన ధర్మాలు కొన్ని ఉన్నాయి. ఆ ధర్మాలని నిర్వర్తించటానికి సూర్యుడి నుండి దిగి వచ్చిన మానవమూర్తి మనువు. అంటే సూర్యుడి మనసు అని చెప్పవచ్చు. మన్వంతరాలు పుట్టి కాలవిభాగాలు ఏర్పడి, సృష్టిలోని వివిధ స్థితులు ఏర్పడటానికి ఇతడే కారణం. మనువు సూర్యుడి మనసు కనుక అతడి సంతతి అయిన మానవులు మనోమయ జీవులు అయ్యారు.ఈ యోగాన్ని మనువు ఇక్ష్వాకునికి అందజేశాడు. భూమిపై జీవుల నిర్మాణం, నిర్వహణం చేయటానికి భూమికి దిగివచ్చినవాడు ఇక్ష్వాకువు. ఇతడు సూర్యుడి నుండి దిగి వచ్చాడు కనుక సూర్యవంశపు రాజుగా చెప్తారు.ఇంతవరకు ఒకరి నుండి మరొకరికి పరంపరగా అంది ఈ యోగం భూమికి దిగివచ్చి భూమిపై ప్రతి అణువులోనూ చేరింది. దానితో ఏకత్వం నుండి వివిధత్వంలోకి ప్రవేశించి, కనుమరుగయింది. అయితే ప్రతి అణువులోను మేల్కొన్న ‘నేను’ అనే ప్రజ్ఞలో ఉన్నది “నేనే” కనుక ప్రతి మానవుడికి విడివిడిగా ఈ పురాతన యోగాన్ని అందించగలను అంటాడు కృష్ణుడు.

మొదట ఉపదేశం చేసింది తనే కదా. సూర్యుడికి చేసినట్టే అందరికి వారి వారి జీవప్రజ్ఞలు యోగాన్ని అందుకునేట్టు చేయటం తన చేతిలో పనే. నిజానికి “నేను” ఉచ్చరించినది జగత్తుగా అయింది.

తనకే ఎందుకు ఉపదేశించాడు. అనే సందేహం అర్జునుడికి రావచ్చు. దానికి కూడా సమాధానం చెపుతున్నాడు. ఈ యోగాన్ని పొందటానికి కావలసిన అర్హత పరస్పర అనుకూల ప్రవృత్తి. అది ఇంతకు ముందు నుండి కృష్ణార్జునుల మధ్య సఖ్యత రూపంలో ఉంది. ఇప్పుడు భక్తుడనని కూడా అర్జునుడు చెప్పుకున్నాడు. చెప్పింది యథాతథంగా ఆచరణలో పెట్టగల మానసిక స్థితి ఉంది.

సఖుడు, భక్తుడు అవటం వల్ల రహస్యమైన ఈ యోగాన్ని ఉపదేశిస్తున్నాను అన్నాడు కృష్ణుడు. ఇది భక్తి లేని వారికి అందదు. ఎప్పటికీ రహస్యంగానే ఉంటుంది. ‘రహస్యం’ అంటే మాటలతో బోధించినా అసలు విషయం మనసుకి తట్టదన్నమాట. పదాలకున్న మామూలు అర్థం తెలుస్తుందే కాని, తత్త్వం స్ఫురించదు. సమస్తమైన వెలుగుకి కారణమైన (సూర్య ప్రజ్ఞ నుండి వచ్చినది కదా) ఈ యోగం పరమరహస్యంగా ఉంది. దాని స్థానం అన్ని జీవుల లోపల ఉంటుంది. అందుకే లోచూపుతో మాత్రమే తెలుస్తుంది.

# మూడు గంటలు జాగ్రత్త.. ఇళ్ల నుంచి బయటకు రాకండి.. హైదరాబాదీలకు హైఅలెర్ట్




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో భారీ వర్షం పడే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరికాసేపట్లో కుండపోత వర్షం కురుస్తుందని తెలిపింది. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకూ భారీ వర్షం పడుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు వాతావరణ శాఖ ఎక్స్ లో అలెర్ట్ చేసింది. ప్రధానంగా హైదరాబాద్ వాసులు ఆఫీసుల నుంచి త్వరగా ఇంటికి చేరుకునే ప్రయత్నం చేయాలని, అలాగే ఇళ్లలో ఉన్న వారు రాత్రి ఎనిమిది గంటల వరకూ బయటకు రావద్దని కూడా హెచ్చరికలు జారీ చేసింది.

**ఎనిమిది గంటల వరకూ...**

అవసరమైతే తప్ప వాహనాలను బయటకు తీయవద్దని, ప్రయాణాలను మానుకోవాలని కూడా సూచించింది. ఇళ్లలోనే ఉండటం క్షేమకరమని వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ లో గత మూడు రోజులుగా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. మధ్యాహ్నం వరకూ ఎండలు దంచికొడుతుండగా, సాయంత్రం సమయానికి నల్లటి మేఘాలు కమ్ముకుంటున్నాయి. సాయంత్రం ఐదు గంటలకే కారు మబ్బులు కమ్ముకుని నగరమంతా చీకట్లు అలుముకుంటున్నాయి. అనేక చోట్ల విద్యుత్ సరఫరాలకు అంతరాయం ఏర్పడింది.

**లోతట్టు ప్రాంతాల ప్రజలను...**

ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వీలయినంత వరకూ సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కూడా ఆదేశించింది. వాహనాలను కూడా ఎగువ ప్రాంతాల్లో పార్క్ చేయాలని, లేకుంటే వర్షపు నీటితో అవి మరమ్మతులకు గురయ్యే అవకాశముందని తెలిపారు. ఆఫీసుల నుంచి వీలయినంత త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, లేకుంటే రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఇళ్లకు ప్రయాణం అవ్వడం సురక్షితమని తెలిపారు. రికార్డు స్థాయిలో వర్షం నమోదయ్యే అవకాశముందని కూడా హెచ్చరించారు.

**తెలంగాణలోనూ...**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రాత్రి వరకూ విధుల్లోనే ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ పోలీసులు కూడా నిరంతరం విధుల్లో ఉంటూ ట్రాఫిక్ వ్యవస్థను క్రమబద్ధీకరించాలని కోరారు. మ్యాన్ హోల్స్ మూతలను ఎవరూ తెరవవద్దని కూడా మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల ఆదేశించారు.హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా మరి కాసేపట్లో భారీ వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాబాద్,వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ను వాతావరణ శాఖ జారీ చేసింది.